తొలి సమయం



## ఇంధనం కొరతతో వాహనదారుల ఇక్కట్లు ఇల్లందులో ఆందోళన




**తొలి సమయం,ఇల్లందు;ఏప్రిల్, 27:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో డీజిల్, పెట్రోల్ కొరతతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పట్టణం శివారు ప్రాంతాల్లో ఉన్న ఆరు పెట్రోల్ బంకుల్లో సగానికి పైగా సరఫరా లేకపోవడంతో సమస్య మరింత తీవ్రమైంది.ఇంధనం లభ్యమయ్యే బంకుల వద్ద వాహనాలు భారీగా బారులు తీరడంతో వాహనదారులు గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొరత కారణంగా కొందరు ముందుగానే డీజిల్ నిల్వలు చేసుకోవడం వల్ల కృత్రిమ కొరత ఏర్పడుతోందని స్థానికులు అంటున్నారు.ఇదిలా ఉండగా, జిల్లాలో ఇంధనం కొరత లేదని అధికారులు చెబుతున్నప్పటికీ, వాస్తవ పరిస్థితులు కొన్ని ప్రాంతాల్లో భిన్నంగా కనిపిస్తున్నాయి. సరఫరా అందిన వెంటనే వాహనదారులకు ఇంధనం అందిస్తున్నామని పెట్రోల్ బంక్ డీలర్లు తెలిపారు.

## దళిత జర్నలిస్ట్ నిట్ట సుదర్శన్‌కు దళిత రత్న అవార్డు



**తొలి సమయం, ఇల్లందు;ఏప్రిల్, 27:**
తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య చేతుల మీదుగా దళిత జర్నలిస్ట్ నిట్ట సుదర్శన్‌కు "దళిత రత్న" అవార్డు ప్రదానం చేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో ఈ అవార్డు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా శంకర్, రాంబాబు నాయక్, మాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రాంప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఉత్తం శ్రీనివాస్, మాల విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డా. నిమ్మ బాబురావు తదితరులు పాల్గొన్నారు.అవార్డు గ్రహీత నిట్ట సుదర్శన్ మాట్లాడుతూ, గత 12 సంవత్సరాలుగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న అన్యాయాలపై జర్నలిస్టుగా పోరాడుతున్నానని తెలిపారు. ఈ అవార్డు తనపై బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో కూడా బాధితుల పక్షాన న్యాయం కోసం కృషి చేస్తానని అన్నారు.చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ, సుదర్శన్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను కమిషన్ దృష్టికి తీసుకువచ్చి బాధితులకు అండగా నిలవడం అభినందనీయమని పేర్కొన్నారు.

## పలు శుభకార్యాలలో పాల్గొన్న మల్లిబాబు యాదవ్ దంపతులు



**తొలిసమయం, ఇల్లందు;ఏప్రిల్, 27:**
కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ మేకల మల్లిఖార్జునరావు - నాగలక్ష్మి దంపతుల కుమారుడు చి. మేకల ముత్తయ్య–చి. ల. సౌ .శైలజ (ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడు గ్రామానికి చెందినచంద్రకాని నాగయ్య, నీలమ్మల కూతురు ) వివాహ నిశ్చయ తాంబూలాల కార్యక్రమంలో మరియు గుర్రాలపాడు గ్రామానికి చెందిన తీగల వెంకటేశ్వర్లు - సుశీలల మనవరాలు చి. కీర్తి ప్రియశ్రీ, ఓణీల అలంకరణ వేడుక, మనవడు చి. విగ్నేష్ కు పంచ కట్టు వేడుకలు గుర్రాలపాడు గ్రామంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల లో కామేపల్లి మాజీ జెడ్పిటిసి, మేకల మల్లిబాబు యాదవ్- అన్నపూర్ణ దంపతులు పాల్గొని అక్షింతలు వేసి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని చిరంజీవులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి షేక్ ఫతే మహమ్మద్, ఏదులాపురం కౌన్సిలర్ బుర్ర మహేష్, జిల్లాకాంగ్రెస్ నాయకులు తోటకూరి శివయ్య గుజ్జర్లపూడి రాంబాబు, ధనియా కుల హనుమంతరావు, ధనియాకుల మాధవరావు, కొమ్మినేని శ్రీనివాసరావు, మేకల మహేష్ బాదావత్ నాగరాజు, తీగల నాగరాజు ధనలక్ష్మి, కడారి వెంకటేశ్వర్లు లక్ష్మి, షేక్ రబ్బానీ పాషా, మేకల లక్ష్మి నారాయణ, డేరంగుల రామారావు ధరావత్ లాలు బండి ఎల్లయ్య, డేరంగుల తిరపయ్య, బొప్పాల వెంకటప్పయ్య, దొడ్డ శ్రీను శీలం పుల్లయ్య చల్ల మల్లయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు పాటిబండ్ల ప్రసాదు, బానోత్ రామా, తురక బిక్షం మంజుల వెంకన్న, బుర్ర అశోక్, బొల్లం నాగయ్య, కర్లపాటి భద్రకాళి, బొల్లం వెంకటేష్, తీగల శివరాం, వెంకన్న సీతారాములు మరియు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలను అడ్డుకున్న అటవీ శాఖ అధికారులు



**తొలి సమయం, ఇల్లందు;ఏప్రిల్ 27:**
ఇల్లందు మండలం, ఇందిరా నగర్ పంచాయతీ లోని రెండోవ వార్డ్ లో వడ్డెర కాలానికి చెందిన రాపోలు. రాములు అనారోగ్యం తోమృతి చెందినాడు.స్థానికంగా ఉన్న అటవీ భూమిలో అంత్యక్రియలునిర్వహిస్తామని ఏర్పాట్లు చేస్తున్న క్రమంలో అటవీ అధికారులు అడ్డుకున్నారు. స్థానిక ప్రజలకు అధికారులమధ్య వాగ్వాదం చేటుచేసుకున్నది.పోలీసులు వచ్చి సమస్యను పరిష్కరించాలని చూడగా స్థానిక మహిళలు గత కొన్ని సంవత్సరాలుగా మేము ఇక్కడే అంత్యక్రియలు నిర్వహిస్తునమని అటవీ అధికారులు వేసిన కంచె ను తొలగించి శవానికి అంత్యక్రియలు నిర్వహించారు. స్థానికులు మాకు స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు మోర పెట్టుకున్న పట్టించుకునేవారు లేరని ఆవేదన వ్యక్తంచేశారు. స్థానిక ఎమ్మెల్యే ను ఎన్ని సార్లు కలిసిన చూద్దామని తెలిపారు కానీ మా సమస్యకు పరిష్కారం లభించడం లేదన్నారు.ఇప్పటికైన అధికారులు ప్రజాప్రతినిధులు మా



సమస్యను పరిష్కారించాలని కోరారు.మాజీ ఉపసర్పంచ్ ఎల్లయ్య, శెట్టి రవి, ప్రస్తుత ఉపసర్పంచ్ ఆదిత్య స్థానిక ప్రజలు మా సమస్యకు పరిష్కారించాలని వేడుకున్నారు.

## సాక్షి విలేకరి ఈరగాని బిక్షం పై 420కేసు నమోదు

**తొలి సమయం మహబూబాబాద్ ఏప్రిల్ 27:**
సాక్షి దినపత్రిక విలేఖరి ఈరగాని బిక్షంపై (420 )చీటింగ్ కేసు నమోదు చేసినట్లు బాధిత జర్నలిస్టు వేముల అయోధ్య రామయ్య తెలియజేశారు. ఆయన తెలియజేసిన వివరాలు ఇలా ఉన్నాయి..2023లో జిల్లా కేంద్రాల్లో బిపిఎల్ కింద 58 మంది జర్నలిస్టులకు నివేషణ స్థలాలు ఇచ్చారు. 58 మంది జర్నలిస్టులలో 40వ సీరియల్ నెంబర్ పై వేముల అయోధ్య రామయ్యకు నివేషణ స్థలం శాంక్షన్ అయ్యింది.. అయితే ఈరగాని బిక్షం అనబడు సాక్షి ప్రధాన పత్రిక స్టాఫ్ రిపోర్టర్, అయోధ్య రామయ్య పేరును సాక్షి ప్రధాన పత్రికను అడ్డుపెట్టుకొని గెజిట్ లిస్టును ఓ స్కెచ్ పెన్ను తో అక్రమంగా కొట్టేసి తన పేరును ఎక్కించుకున్నాడు.. ఆర్టిఐ సమాచారం ద్వారా గెజిట్ లిస్టును తెప్పించుకొని.. కోర్టు ద్వారా ప్రైవేట్ కంప్లైంట్ చేయగా సాక్షి విలేఖరి ఈరగాని బిక్షంపై 420 కేసు నమోదు అయ్యింది అని తెలియ చేశారుగతంలో ఈరగని బిక్షం వేరువేరు జిల్లాలలో జర్నలిస్టు పేరున నివేషణ స్థలాలు తీసుకొని తిరిగి మానుకోటలో కూడా అక్రమంగా నివేషణ స్థలం తీసుకున్నాడనే ఆరోపణపై ఈ ఎఫ్ ఐ ఆర్ నమోదు కావడం గమనార్హం.